సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,8 మే 2024


## వీడియో గ్రాఫర్‌పై వైసీపీ కార్యకర్త దాడి



**యలమంచిలి, మేజర్‌న్యూస్:** యలమంచిలి మండలం పెనుమ ద్రు గ్రామంలో వైసీపీ పార్టీ ఇంటింటి ప్రచారం జరుగుతుంది, ఎన్నికల అధికారి నియమించిన వీడియో గ్రాఫర్ పై ఒక కార్యకర్త అనుచితంగా వ్యాఖ్యలు చేస్తూ దాడి చేశారు, దీంతో గాయమైన వీడియో గ్రాఫర్ పాలకొల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు, అతని కెమెరా ధ్వంసం అయింది. యలమంచిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం కోరుతుంది,

## ద్వారకా తిరుమలలో భారీ వర్షం





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ద్వారకాతిరుమల గ్రామంలోని మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. దీంతో ఆకాశం పూర్తిగా మేఘవృతమై కారు ముబ్బులు,చిన్న వెంకన్న ఆలయాన్ని కమ్మేసాయి విపరీతమైన గాలి ఉరుములతో మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఇప్పటివరకు ఎండ వేడి మితో అల్లాడిపోయిన ప్రజలు వాతావరణ ఒక్కసారిగా చల్లబడటంతో ఉపశమనం పొందుతున్నారు.

# ప్రలోభాలు నియంత్రించేందుకు తనిఖీలు ముమ్మరం

### ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి నిఘా మరింత పెంచాలి
### జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపరిచే చర్యలను నియంత్రించండంలో భాగంగా ఎస్ఎస్‌టి.,ఎఫ్.ఎస్.టి బృందాల తనిఖీలు మరింత ముమ్మరం చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె. .ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండిప్రశాంతవాతావరణంలోనైతికపరమైన ఎన్నికల నిర్వహణ,ఎన్నికలసామాగ్రిపంపిణీ,ఎన్నికల సిబ్బంది విధులకేటా యింపుపై జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల నిఘా బృందాల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగాకలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో నైతికపరమైన ఎన్నికల నిర్వహణకు ప్రతీ అధికారి కృషి చేయాలన్నారు. ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న దృష్ట్యా నగదు, మద్యం వంటివి చలామణి కాకుండా చర్యలను తీసుకోవాలని, సంబంధిత ఆర్వోలు ఆయా నిఘా బృందాల పనితీరును రాత్రిపూట పరిశీలించాలన్నారు. ఎన్నికల పోలింగ్ రోజు ముందుగా జిల్లాలో పలు రాజకీయ పార్టీలు, ప్రతినిధులు ఓటర్లను ప్రలోభ పరిచేందుకు నగదు పంపిణీ, పలు మార్గాలు అవలంబించే అవకాశం ఉన్నందున వివిధ రాజకీయ పార్టీలు కల్పించే ప్రలోభాలను నియంత్రించేందుకు ప్రత్యేక నిఘా పెట్టాలనిబృందాలతనిఖీలో ఎవరైనా ఓటర్లకు ప్రలోభాలు చేయకుండా నియంత్రించాలన్నారు.జిల్లాలోని సీజర్స్ బృందాలు తమ నిఘా ని మరింతగా చేయాలనీ, ముఖ్యంగా రాత్రి సమయాలలో పంపిణీ ఉండే అవకాశం ఉన్నందున ప్రలోభాలు అందించే అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి ఆయా ప్రదేశాలపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి ఈవీఎం మిషన్ యూనిట్లు, వివి పాట్ లు, ఇతర సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి అందించేందుకు, వాహనాల ఏర్పాట్లపై ప్రతీ రిటర్నింగ్ అధికారి పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఆర్వో టేబుల్, ఎన్నికల సామాగ్రి పంపిణీ కౌంటర్,హెల్ప్‌డెస్క్ ,పార్కింగ్‌ల వద్ద పబ్లిక్అడ్రస్‌సిస్టమ్ ఏర్పాటు చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఎన్నికల సామాగ్రి పంపిణీకి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసుకుని ఎటువంటి గందరగోళ పరిస్థితులు లేకుండా ఆర్వోలు చర్యలు తీసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, తాగునీరు, అంబులెన్సు, ఫైర్ వాహనం. 108 వాహనాలు సిద్ధంగా ఉండాలన్నారు. వైద్య శిబిరంలో ఓఆర్ఎస్ ,బిపి, హార్ట్ ఎటాక్ లైఫ్ సేవింగ్ మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని కలెక్టర్ చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ రోజున ఉదయం 6.30 ని.ల కల్లా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కు ముందు రోజే ఎన్నికల సామాగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు.ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట రెడ్ క్రాస్ వాలంటీర్లతో పాటు, వీల్ చైర్ ఏర్పాటుచేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇంకా మిగిలి ఉన్న ఓటర్ల స్లిప్పుల పంపిణీ బుధవారం నాటికి పంపిణీ పూర్తి చేయాలన్నారు. డిఆర్ఓ డి.పుష్పమణి, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలపై టిడిపి,జనసేన కుట్ర

### డిప్యూటీ సీఎం 'కొట్టు'

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాల అమలుపై తెలుగుదేశం, జనసేన పార్టీలు కుట్ర పన్నాయని డిప్యూటీ సీఎం, తాడేపల్లిగూడెం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. దండగర్ర గ్రామంలో ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. గత 59 నెలలుగా కొనసాగుతున్న సంక్షేమ పథకాలను ఎన్నికల పేరుతో ఇవాళ అడ్డుకోవడం తగదన్నారు. ఎన్నికల కోడ్ రావడానికి ముందే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా సంక్షేమ పథకాల నిధులను విడుదల చేస్తూ బటన్లు నొక్కారన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పేద పిల్లలు ఉన్నత చదువులకు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన నిధులు కూడా విడుదల చేయకుండా అడ్డుకోవడం వలన మహిళలు, రైతులు, విద్యార్థులు నష్టపోయే పరిస్థితి నెలకొంది అన్నారు. ఈ పథకాలు ఇవాళ కొత్తగా వచ్చినవి కాదని, గత 59 నెలలుగా అమలవుతున్న పాత పథకాలేనని మంత్రి కొట్టు స్పష్టం చేశారు. ఈ నిధులు విడుదలకు తక్షణమే అనుమతించాలని ఆయన కోరారు. నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను అడ్డుకున్న చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు కుట్ర చేసి సంక్షేమ పథకాలు నిధులు విడుదల కాకుండా అడ్డుకున్నట్లు అనుమానం కలుగుతుంది అన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులను ఇబ్బంది పెట్టే విధంగా నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. న్యాయం ప్రజల పక్షాన ఉంటుందని నమ్మకం ఉందన్నారు.

# నేటి నుండి 11వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం



**భీమవరం,మేజర్‌న్యూస్:** నేటి నుండి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద పోస్టల్ బ్యాలెట్ కొనసాగ నున్నదని, ఎన్నికల సిబ్బంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారుజిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ కు 13,854 మంది దరఖాస్తు చేసుకాగా, ఏడు నియోజకవర్గాల్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ద్వారా సోమవారం 7,540 మంది, మంగళవారం 5,233 మంది మొత్తం 12,773 మంది ఓటును వినియోగించు కోవడంజరిగిందనీ తెలిపారు.రెండు రోజులుగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నియోజక వర్గాలవారీగా 56 ఆచంటలో 1,483 మంది దరఖాస్తు చేసుకోగా1,387మంది,57పాలకొల్లు నియోజక వర్గంలో 2,210 మందికి గాను 2,033 మంది, 58 నరసాపురం నియోజకవర్గంలో 1583 మందికి గాను 1,489మంది, 59 భీమవరం నియోజకవర్గంలో 2,781 మందికి గాను 2,530 మంది,60 ఉండి నియోజకవర్గంలో 1,625మందికిగాను1,591 మంది,61తణుకు నియోజకవర్గంలో2,156మందికిగాను 1,943 మంది, తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో 2,011 మందికి గాను 1,800 మంది ఓటును వినియోగించడం జరిగిందని తెలిపారు.సోమ, మంగళవారాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా ఓటును వినియోగించుకోని వారు 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వినియోగించు కోవచ్చునని తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం, సిఈఓ ఉత్తర్వులు మేరకు ఎన్నికల విధులలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు మే 1 నాటికి ఫారం 12 ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండి జిల్లాలో ఓటు హక్కు కలిగి మే ఒకటి నాటికి దరఖాస్తు చేసుకొననివారు రేపు 8వ తేదీ నేరుగా సంబంధిత నియోజకవర్గ ఆర్ ఓ కార్యాలయం నందు ఫామ్12 అందజేసీ ఓటును పొందవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేసిన జిల్లా ఎస్పీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును మంగళవారం ఏలూరు జిల్లా ఎస్పీమేరీప్రశాంతి వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భముగా ఉద్యోగ నిర్వహణలో ఉన్న ప్రతి ఉద్యోగి పోస్టల్‌బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు.ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వుల మేరకు ప్రతి ఒక్కరు వారి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## మీరా గ్రంథాలయంలో అల్లూరికి నివాళి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** మన్య విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక మీరాస్మారక గ్రంథాలయంలో భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా గ్రంథాలయ విజ్ఞాన కేంద్రం కమిటీ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మన్య ప్రాంతంలో ఆదివాసి గిరిజన ప్రజలను బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా మన్యం విప్లవాన్ని చేపట్టిన అల్లూరి మనందరికీ ఎంతో స్ఫూర్తిదాయమన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘ నాయకురాలు పొగాకు పూర్ణ, గ్రంథాలయ నిర్వహ కమిటీ సభ్యులు నోములు కొండ, పొగాకు నారాయణరావు, వాసా రామలింగం, నవాబత్తుల హరి, మహిళలు కే వెంకటలక్ష్మి, ఝాన్సీ రాణి, శ్రీదేవి అనూష తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ద్వారకాతిరుమల సబ్ స్టేషన్‌లో కొత్త బ్రేకర్ ను అమరుస్తున్న కారణంగా నేడు 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కరెంటుకి అంతరాయం ఏర్పడుతుం దని దాని కారణంగా హెడ్ క్వార్టర్, చిన్న వెంకన్న టెంపుల్‌కి, దొరసాని పాడు, సత్తినగూడెం, రాళ్ల కుంట, ద్వారకా తిరుమల సబ్ స్టేషన్ పరిధిలో గల ఇండస్ట్రీస్ లీడర్ అనగా సిఆర్‌సి గ్రామాలకి కరెంటు సరఫరా అంతరాయం కలుగుతుందని జెపిబి నటరాజన్ తెలిపారు.

# ఓటర్లకు ప్రలోభాల ఎర?





### ప్రైవేటు ఆసుపత్రిలో బహిరంగంగా నగదు పంపిణీ
### ఓటుకు రూ.1000 నుండి రూ.1500 !

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఓటర్లకు ప్రలోబాల ఎరవేశారు. పట్టపగలే బహిరంగంగా ఓటర్లకు నగదు పంపిణీ చేసినా పట్టించుకునే వారు లేకపోయారని ప్రజలు విమర్శిస్తున్నారు. అభ్యర్థులు తమ గెలుపే లక్ష్యంగా చేసుకుని ఓటర్లకు నగదు పంపిణీ చేశారు.గత రెండు రోజుల క్రితం అధికార వైసిపి నాయకులు, జనసేన నాయకులు నగదు పంపిణీ చేశారు. తరువాత ఈనెల 7,8తేదీల్లో కూడా ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించగా తాజాగా మంగళవారం పలు ఉద్యోగ, ఉపాధ్యాయులుకు ప్రధాన పార్టీలునగదు ఎరచూపారు.ఓటుకు రూ.1000 నుండి రూ.1500 అందజేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అధికార వైసిపి నాయకులు బుట్టాయిగూడెం కొయ్యలగూడెం మండల సరిహద్దు గ్రామమైన కన్నాపురంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నగదు పంపిణీ చేశారు. జనసేన పార్టీ నాయకులు వారికి అవకాశం ఉన్న ప్రదేశానికి ఉద్యోగులనురప్పించుకొనినగదుపంపిణీచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజలకు వైద్యం అందించాల్సిన ప్రైవేట్ ఆసుపత్రిలో నగదు పంపిణీ చేయడంపై స్థానికులు గ్రామస్తులుఆసుపత్రి యాజ మాన్యంపై బహిరంగంగా విమర్శిస్తున్నారు. రోగులకు వైద్యం చేయాల్సిన ప్రదేశాల్లో అక్రమంగా నగదు పంపిణీ చేయడం ఏమిటంటు మండి పడుతున్నారు.అధికారులకు పోలీసులకు తెలిసే పంపిణీ చేస్తున్నారా లేక రహస్యంగా పంపిణీ చేస్తున్నారా అనేది ఎవరికి అర్థం కావడం లేదు అని చెబుతున్నారు. గతంలో చాలామంది ఉద్యోగులు తాము డబ్బులు తీసుకోకుండా ఓటు వేస్తామని కరాకండిగా చెప్పి అలానే చేసేవారు. ప్రస్తుతం అప్పటికి ఇప్పటికీ రోజులు మారడంతో కొంతమంది ఉద్యోగులు డబ్బులు ఇస్తే గాని ఓటు వేయమనే ధోరణిలో ఉన్నారు. ప్రభుత్వ,ప్రతిపక్ష నాయకులు ఎక్కడ డబ్బులు పంచుతున్నారో ఎంక్వయిరీ చేసి ఇరు పార్టీల వద్ద డబ్బులు తెచ్చుకుంటున్నారు. ఓటు ఎవరికి వేసాం అనేది ముఖ్యం కాదుకానీ ప్రధాన పార్టీల దగ్గర డబ్బులు తెచ్చామా లేదా అన్నదే మొదటిగా చూస్తున్నారు. గతంలో డబ్బులు పంపిణీరాత్రి 11గంటల నుండి ప్రారంభమై తెల్లవారుజాము నాలుగు గంటలకుపూర్తయ్యేది.ఇప్పుడుదానికి భిన్నంగా పట్టపగలే బహిరంగంగా పంపిణీ చేయడం గమనార్హం.

## కాపులకు న్యాయం చేసింది

### రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ..ముద్రగడ పద్మనాభం



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**కాపులకు న్యాయం చేసింది ఆనాడు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుతంసీఎం జగన్మోహన్ రెడ్డిలే అని వైసీపీ నాయకులు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. మంగళ వారంప ట్టణం లోని హైవేఇన్ కళ్యాణ మండపంలో జరిగిన కాపు ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ మన సంక్షేమం కోసం పాటుపడే సీఎం జగన్ రెడ్డికి కాపులంతా అండగా ఉండవలసినబాధ్యత మనందరిపై ఉందిఅన్నారు.రాష్ట్రంలో ఉన్న పేద కాపులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు.ఆ సంక్షేమ కార్యక్రమాలన్నీ మళ్ళీ అందాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డి ,నరసాపురం నియోజకవర్గంలో ప్రసాదరాజును పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలిముద్రగడ పద్మనాభం పిలుపునిచ్చారు. కులమత ప్రాంత వర్గ విభేదాలు లేకుండా అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందజేశాము.మీ ఇంట్లో మనిషిగా అందరికీ అందుబాటులో ఉన్నాను.మీ అందరికీ మరింత మంచిచేయడానికి సిద్ధంగా ఉన్నాను. రాబోయే రోజుల్లో కాపుల అభివృద్ధికి కృషి చేస్తాను. నన్ను గెలిపించవలసిన బాధ్యత మీ అందరిపై ఉందని నరసాపురం నియోజకవర్గ అసెంబ్లీఅభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలోచాగంటి సత్యనారాయణ,పప్పుల రామారావుతదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి..శ్రీ కృష్ణంరాజు



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :**మండలంలోని రామన్నపాలెం గ్రామంలో "ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమం"లో నరసాపురం నియోజికవర్గ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుతనయుడుముదునూరి శ్రీకృష్ణం రాజు అల్లుడు అడ్డూరి అనిర్విపా ల్గొన్నారు. మంగళవారం జరిగినఈకార్యక్రమం సందర్భం గా నియోజకవర్గంలో అభివృద్ధి కోసం తపన పడి, ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని చేసి చూపించిన ప్రసాద్ రాజుకు పట్టం కట్టాలని కోరారు. ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి పెనుమల్లిలో విస్తృత ప్రచారం



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్:** కైకలూరు కూటమి అభ్యర్థి డా.కామినేని శ్రీనివాస్ముదినేపల్లి మండలంలో పెనుమల్లి,సంకర్షణపురం, గురజ, సింగరాయపాలెం,చేవూరు,కోమర్రు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైకలూరు అభివృద్ధికి అన్నివర్గాలఆకాంక్షమేరకుఅభివృద్ధి చేస్తానన్నా రు. టిడిపి,జనసేన బలపర్చిన తనకు కమలం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లునరసింహారావు,కొ కన్వీనర్,నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కొడాలివినోద్,సర్పంచ్‌సంకులనాని,డా,సిఎల్ వెంకట్రావు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహన్ రావు,బొర్రా చలమయ్య,కొత్తూరు విఠల్,ఈడ్టే సుధాకర్,పంతగాని సురేష్,పోసిన పాండురంగారావు,బొంగు రవికుమార్,టిడిపి,జనసేన,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కూడా పోస్టల్ బ్యాలెట్ కోసం దరకాస్తు చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది.8వ తేదీ బుధవారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపా రు.కేటాయించిన షెడ్యూలు ప్రకారం ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం–12 దరఖాస్తును అనివార్య కారణాల వల్ల సమర్పించలేని వారు, అలాగే ఫారం–12 సబ్మిట్ చేసి ఏదైనా కారణం చేత పోస్టల్ బ్యాలెట్ ను పొందని వారు తమకు ఓటు హక్కు కలిగిన నియోజకవర్గ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారుల వద్ద ఫారం–12 సబ్మిట్ చేసి 8వ తేదీ (బుధవారం) కూడా సబంధిత నియోజకవర్గ ఆర్ఓ కార్యాలయంలో ఉదయం 10.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల లోపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం తీసుకురావాల్సిన పత్రాలుఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్, ఓటరు ఐడి కార్డు, ఆదార్ కార్డు,ఎంప్లాయ్ ఐడి కార్డ్ ఉండాలని తెలిపారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
బుధవారం
8 మే 2024


# వైసిపి అభ్యర్థులు పివిఎల్, ఉమాబాలను గెలిపించాలి



**ఆకివీడు, మేజర్‌న్యూస్:** ఎస్.టి కులస్తులు ఉండి వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి పివిఎల్ నరసింహ రాజు ని, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల ను గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని ఏ పి సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న కోరారు. ఉండి నియోజకవర్గం లోని ఆకివీడు పట్టణంలో ఉన్న సంచారజాతులైన చెంచుల, ఎరుకుల కులస్తులను ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ వీరన్న కలిసి ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పివిఎల్ నరసింహారాజు ని, నరసాపురం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరు ఉమా బాల ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైయస్ జగన్ అన్న మళ్లీ సీఎం ను చేసుకుంటే అమ్మ ఒడి, చేయూత, ఆసరా, ఆరోగ్యశ్రీ జగనన్న పక్క గృహాలు తదితర సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ చైర్పర్సన్ హైమావతి , ఎస్టీ సంఘ నాయకులు సాల అశోక్ , స్థానిక కౌన్సిలర్ జిల్లా పెద్దిరాజు , దొడ్డి జగదీష్ , గేదెల అప్పారావు ,జొగి నాగరాజు, సంద కేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# డిఎన్ఆర్ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు ప్రచారం



**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వడాలిలో పార్టీ శ్రేణులతో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను 99 శాతం అమలు పర్చిన సీఎం. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరో అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పటివరకు అమలుపరిచిన సంక్షేమాభివృద్ధి పథకాలు ఇంటింటా వివరించి కొత్త ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరీదు దుర్గశ్రీ హనుమంతు,నాయకులు,ఈడే వెంకటేశ్వరరావు,అనగాని సోమయ్య,ఉడతా వెంకటేశ్వరరావు,వాలంటీర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు వైసీపీ విజయానికి శ్రీరామరక్ష



పెనుగొండ,మేజర్‌న్యూస్:ఎన్నికల్లోవైఎస్సార్ సీపీ ప్రభంజన ఖాయమని, రోజురోజుకు ముఖ్యమంత్రివైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిపైప్రజల్లో అభిమానం పెరుగుతుందని మాజీ మంత్రి,వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం పెనుగొండ డాక్టర్ వైఎస్సార్ కూడలి నుంచి, కంచికామాక్షీ ఆలయం, గాంధీ బొమ్మల సెంటర్, రాజీవ్ సెంటర్, బీసీ కమ్యూనిటీ హాల్, సిద్ధాంతం రోడ్డు, దుర్గమ్మ ఆలయం కోటిపల్లి వారి వీధి, శ్రీరామ్ నగర్, జవ్వాదివారివీధి,వేంద్రవారివీధిల్లోఎన్నికలశంఖారావం పాద యాత్ర నిర్వహించారు.సంక్షేమ పథకాలు విజయానికి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయన్నారు. ఎన్నికల ముందు వరకూ సంక్షేమ పథకాలతో ఏపీ శ్రీలంకగా మారిపోతుందంటూ చంద్రబాబు, వారి దత్తపుత్రుడు ప్రచారం చేసారన్నారు. నేడు వారి మ్యానిఫెస్టోలో సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనే కొత్త పథకాలుగా ప్రకటించి మరింత మెరుగ్గా చేస్తామనడంప్రజలమభ్యపెట్టడమేననిప్రజలు గ్రహించారన్నారు. సీఎం జగన్ అప్పులు చేసారని ప్రచారం చేసిన వారే, తిరిగి అవే పథకాలు ప్రవేశ పెడతామంటూ ప్రచారం చేసుకొంటుండడంతో ప్రజలు నవ్వుతున్నారన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగింపుకు సీఎం జగన్‌కు అండగా ఉండడానికి రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపైనే వేసి గెలిపించాలన విజ్ఞప్తి చేశారు.

**అటు జోరు వర్షం.. ఇటు పూల వర్షం**

మంగళవారం పెనుగొండలో పాదయాత్ర ప్రారంభం నుంచి జోరు వర్షం కురిసింది.. దీనికి దీటుగా ప్రజలు శ్రీరంగనాథరాజుకు పూలవర్షం కురిపించారు.నాలుగు గంటలకు ప్రారంభమైన వర్షం కురుస్తూనే ఉన్నా నాయకులు, కార్యకర్తలు ఎక్కడా వెనుకడుగు వేయకుండా పాదయాత్ర జోరుగా కొనసాగించారు. మహిళలు నీరాజనం పలికారు. దీంతోమరింతఉత్సాహం నెలకొంది. కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టరు కూనపరెడ్డి లక్ష్మయ్యనాయుడు(నానాజీ), ఎంపీపీ పుతీనీడి వెంకటేశ్వరరావు(పెద్ద),జడ్పీటీసీ పోదూరి గోవర్ధన రామయ్య, మండల కో ఆప్షన్ సభ్యురాలు రిజ్వానా షరీఫ్,ఉప సర్పంచ్ ఆకిశెట్టి వరలక్ష్మీ చంటి, ఎంపీటీసీలు మద్దింశెట్టి లక్ష్మీ, తాడి సుబ్బిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, ఎన్నికల పరిశీలకుడు దిరిశాల శ్రీనివాస్, మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, పలివెల శ్రీను, బాలం సత్తిరాజు, సుంకర నాగబాబులు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ తానేటి మల్లి, పార్టీ నాయకులు నూలి తాతాజీ, గ్రంధి లక్ష్మీనారాయణ, నౌడు దుర్గారావు,తానేటిరాంబాబు,చెవ్వేటిరాజు,తిక్కిరెడ్డిపవన్, పాలసత్తిరామి రెడ్డి, చరణ్ రెడ్డి, మేడపాటి వీర్రెడ్డి, కుడిపూడి సత్యనారాయణ, నరేంద్ర, బోణం సుబ్రమ్మణ్యం, కాపిశెట్టి మణికంఠ, రాజేష్ నాయుడు, నాగిశెట్టి నరసింహరావులు పాల్గొన్నారు.

# జనసేనలో సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యుడు బూరాడ చేరిక



**పెంటపాడు,మేజర్ న్యూస్:** పెంటపాడు మండలం ముదునూరు సొసైటీ త్రి సభ్య కమిటీ చైర్మన్ బూరాడ శ్రీనివాస్ జనసేన తీర్థం తీసుకున్నారు. జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్,నాయకులు తోట పూర్ణ గోపాల సత్యనారాయణ (గోపి)లు బురాడ కు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుదీర్ఘ కాలం పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన శ్రీనివాస్ జనసేన పార్టీలో చేరడంతో వైసిపి కి కోలుకోలేని దెబ్బ తగిలింది. గ్రామంలో అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతనానికి తీవ్రంగా కృషి చేశారు. నియోజవర్గంలోని మంచి పేరును ఆపాదించుకున్న బూరాడ పార్టీ ఫిరాయించడంతో జనసేనకు మరింత బలం చేకూరినట్లు అయింది.

# చలివేంద్రం (ఫ్రూట్ సలాడ్) ఏర్పాటు



పెనుగొండ,మేజర్‌న్యూస్: పెనుగొండ మండల పరిధిలోని వేంద్ర వారి వీధివద్ద బెంచ్ బాయ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఫ్రూట్ సలాడ్ ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో ఫ్రూట్ సలాడ్ పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా బెంచ్ బాయ్స్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు మండుతున్నాయని, పాదచారులు, ప్రయాణికులు తాగునీటికి ఇబ్బంది పడకూడదని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# జగన్ హయాంలో దళితుల్ని పట్టించుకోలేదు



**కలిదిండి, మేజర్‌న్యూస్:** కలిదిండి మండల స్థాయిలో ఎస్సీ సెల్ నాయకులు తరపున కలిదిండి మండలంలో ఉన్న దళిత గ్రామం సంతోషపురం లో డోర్ టు డోర్ క్యాంపింగ్ నిర్వహించారు. ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో దళితులకు వచ్చే ఎస్సీ కార్పొరేషన్ నిధులు నిల్లు చేసి, దలితులను చిన్న చూపు చూస్తూ.. మాస్క్ అడిగిన డా: సుధాకర్ హింసించి చంపిన విషయం, మరియు డ్రైవర్ సుబ్రమణ్యనీ చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్యే అనంతబాబు విషయం విదితమే అని దళిత నాయకులు ప్రశ్నించారు. ఎన్ డి ఏ కూటమి ని అత్యధిక మెజార్టీతో గెలిపించమని కోరారు. కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కమలం గుర్తుకి " మరియు ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ కుమార్ యాదవ్ కి "సైకిల్ గుర్తుకి " ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి దళిత నాయకులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కురెళ్ళ ఏడుకొండలు. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్ళ రాజు. తూము పేతురు. గోవతాటి రవికుమార్. నాదెండ్ల విశ్వేశ్వరరావు. అంబటి నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోరుతూ భారీ ర్యాలీ



**నరసాపురం,మేజర్‌న్యూస్:** కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ లు ప్రజలు మద్దత్తు తెలపాలని కోరుతూ మంగళవారం నరసాపురం నియోజకవర్గమంతా రోడ్ షో నిర్వహించారు. అభ్యర్థులను హారతులతో, పూల వర్షం కురిపిస్తూ పెద్దలు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ రోడ్ షో లో మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళి కృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు దంతులూరి నరసింహరాజు(నరేంద్ర) తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 11వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం



**భీమవరం, మేజర్ న్యూస్:** నేటి నుండి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద పోస్టల్ బ్యాలెట్ కొనసాగనున్నదని, ఎన్నికల సిబ్బంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. .జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ కు 13,854 మంది దరఖాస్తు చేసుకాగా, ఏడు నియోజకవర్గాల్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ద్వారా సోమవారం 7,540 మంది, మంగళవారం 5,233 మంది మొత్తం 12,773 మంది ఓటును వినియోగించుకోవడం జరిగిందనీ తెలిపారు.రెండు రోజులుగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నియోజక వర్గాలవారీగా 56 ఆచంట లో 1,483 మంది దరఖాస్తు చేసుకోగా 1,387 మంది, 57 పాలకొల్లు నియోజకవర్గం లో 2,021 మందికి గాను 2,033 మంది, 58 నరసాపురం నియోజకవర్గంలో 1583 మందికి గాను 1,489 మంది, 59 భీమవరం నియోజకవర్గం లో 2,781 మందికి గాను 2,530 మంది, 60 ఉండి నియోజకవర్గంలో 1,625 మందికి గాను 1,591 మంది, 61 తణుకు నియోజకవర్గంలో 2,156 మందికి గాను 1,943 మంది, తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో 2,011 మందికి గాను 1,800 మంది ఓటును వినియోగించడం జరిగిందని తెలిపారు. సోమ, మంగళవారాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా ఓటును వినియోగించుకోని వారు 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వినియోగించుకోవచ్చునని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం, సిఈఓ ఉత్తర్వులు మేరకు ఎన్నికల విధులలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు మే 1 నాటికి ఫారం 12 ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండి జిల్లాలో ఓటు హక్కు కలిగి మే ఒకటి నాటికి దరఖాస్తు చేసుకొననివారు రేపు 8వ తేదీ నేరుగా సంబంధిత నియోజకవర్గ ఆర్ ఓ కార్యాలయం నందు ఫామ్12 అందజేసీ ఓటును పొందవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి.. వంగవీటి రాధా



**నరసాపురం, మేజర్ న్యూస్:** ఐదేళ్లు జగన్ రెడ్డి బటన్ నొక్కి అలసిపోయాడు. 13వ తేదీ రెండు బటన్లు నొక్కి వర్మను, నాయకర్‌ను అని వంగవీటి రాధా పిలుపునిచ్చారు. స్టీమర్ రోడ్ సెంటర్ రోడ్ షోలో మంగళవారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. అవినీతి ప్రసాద్ రాజును ఓడించండి అంటూ పిలుపునిచ్చారు. నరసాపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి శ్రీనివాస వర్మ, అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి బొమ్మిడి నాయకర్లు నరసాపురంలో మంగళవారం రాత్రి నిర్వహించిన రోడ్ షో సందర్భంగా స్టీమర్ రోడ్డు సెంటర్లో కూటమి పార్టీల నాయకులు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. వాహనంపై నుంచి వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు.. ఆయన అమలు చేయబోతున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా ప్రమాదకరమైందని, మన భూహక్కులన్నీ ఆయనకు వెళతాయని హెచ్చరించారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం చక్కటి అభివృద్ధి అందిస్తుందన్నారు. నరసాపురం ప్రజలందరూ కూటమిని గెలిపించాలని కోరారు. కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రసాద్ రాజు ఐదేళ్లలో చేసిన అవినీతి ఏమిటో ప్రజలందరికీ తెలుసు అన్నారు . ఆయన అవినీతికి అడ్డుకట్ట వేయాలంటే ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. లేకపోతే నరసాపురం భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు ఉండదు అన్నారు. పవన్ కళ్యాణ్ మోదీ నాయకత్వంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తుందన్నారు.
నరసాపురంలో కొన్నిచోట్ల అధికార పార్టీ ప్రజలను బెదిరిస్తుందని ఎవరు భయపడవద్దు అన్నారు. వారందరికీ నేను భరోసాగా ఉంటానని లేకపోతే వంగవీటి రాధా, లేకపోతే బొమ్మిడి నాయకర్ , శ్రీనివాస్ వర్మ ఉంటారన్నారు. ఇంకా అవసరమైతే చంద్రబాబు పవన్ కళ్యాణ్ మోడీ ఉంటారని కూటమి పార్టీలోని నాయకులు ఎవరు భయపడవద్దు అంటూ భరోసా ఇచ్చారు. ఎంతో సౌమ్యుడైన నాయకర్, భూపతి రాజు శ్రీనివాస్ వర్మను గెలిపించాలని కోరరు. పార్లమెంటు అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,బండారు మాధవ నాయుడు, పుత్తూరి రామరాజు, రాహుల్ దంతులూరి నరేంద్ర బిజెపి టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు. అనంతరంరోడ్డు షో రుస్తుం బాధ ,సీతారాంపురం మీదుగా సాగింది.

# కూటమి విజయం సాధించడం ఖాయం

## తెలుగు యువత అధ్యక్షుడు మండ ప్రసాద్



**పెనుగొండ,మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో కూటమి విజయం సాధించడం ఖాయమని మండల తెలుగుదేశం యువత అధ్యక్షుడు, వార్డ్ సభ్యుడు మండ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మండ ప్రసాద్ మాట్లాడుతూ నరసాపురం ఎంపీ కూటమి అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, ఆచంట కూటమి టిడిపి అభ్యర్థి పితానిసత్యనారాయణ పై ఎమ్మెల్యే రంగనాథరాజు ఆరోపణలు చేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. శ్రీ రంగనాథ రాజు పెనుగొండ గ్రామానికి ఏమిచేసారో ప్రజలు అన్ని విషయాలు గ్రహించాలని, గ్రామ పంచాయతీ నుండి ఒక్కపనికూడాజరగనీయకుడా పంచాయితీ సెక్రటరీలను ఎంతమందిని మార్చారో ప్రజలకు తెలుసన్నారు. రాబోయే ఎన్నికలలో నరసాపురం బిజెపి కూటమి ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మను కమలం పువ్వు గుర్తుపైన, ఆచంట అసెంబ్లీ టిడిపి కూటమి అభ్యర్థి పితాని సత్యనారాయణను సైకిల్ గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పెనుగొండలో ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు అందించి వివరించారు.

# విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతివేడుకలు



**పాలకొల్లు , మేజర్ న్యూస్:** స్థానిక జివి యస్ విఆర్ఎం. మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు విశ్వ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ 164 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడితూ ఈయన కవి మాత్రమే కాదు ఆధ్యాత్మికవేత్త. చిత్రకారుడు. మానవతావాది. గొప్ప దేశభక్తుడని. ఈయన చిన్నతనంలోనే కవితలు రాసి అవి పత్రికలు పంపేవాడని. అవి పత్రికలో వచ్చేవని. ఇంగ్లాండ్ నుంచి వచ్చిన తర్వాత భారతదేశంలో తన ఆలోచన తగ్గట్టుగా శాంతినికేతన్ స్థాపించాడని. చెట్లు కింద తరగతుల నిర్వహించేవారు. ఆకాశం పందిరిగా. పచ్చగడ్డి తివాచీగా. పకృతమ్మ ఒడిలో పాటల నేర్పేవారు. ఆ పాఠశాల నేడు విశ్వభారతి యూనివర్సిటీగా అభివృద్ధి చెందింది. 1913లో గీతాంజలి అద్భుత కావ్యానికి నోబెల్ పురస్కారం అందుకున్న తొలి ఆసియా వాసి. స్వాతంత్ర సంగ్రామంలో అనేక దేశభక్తి గీతాలు రచించి ప్రజలలో ఉత్సాహం నింపేవాడని. జనగణమన గీతం తో జాతిని ఐక్యం చేశాడని సందర్భంగా చెప్పారు,

# అభివృద్ధి చూశారు.. ఎమ్మెల్యే నిమ్మలను గెలిపించండి



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చేసిన అభివృద్ధి పనులను చూశారని రాబోయే మన ప్రభుత్వంలో మరింత జరగాలంటే మరోసారి గెలిపించాలని నిమ్మల సూర్యకుమారి తెలిపారు. ఆమె మంగళవారం టిడిపి జనసేన బిజెపి శ్రేణులతో కలిసి పట్టణ 15,16, 21, 23,27 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే రామానాయుడు, ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మలను గెలిపించాలని కోరారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో అమలు జరిగే సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. పేదలు మహిళల సొంతింటి కల తీరేలా వచ్చే శ్రావణమాసం ఆగస్టులో టిడ్కో గృహప్రవేశాలను ఎమ్మెల్యే నిమ్మల చేయిస్తారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు 15వ వార్డు అధ్యక్షులు కొండ్రెడ్డి సూరిబాబు కార్యదర్శి వాక శ్రీనివాస్, 16వ వార్డు అధ్యక్షులు కొల్లబత్తుల బాబురావు కార్యదర్శి తలగంశెట్టి ఏసుప్రభాకర్, 21 వ వార్డు అధ్యక్షులు వందరపు శ్రీనివాస్ కార్యదర్శి రఘుమండ వెంకటరమణ 23వ వార్డు బాలి ఏడుకొండలు కార్యదర్శి అన్నాబత్తుల దుర్గారావు, 27వ వార్డు మాజీ కౌన్సిలర్ బీరా వెంకటరమణ ముత్తాబత్తుల దొరబాబు తోట వెంకటేశ్వరరావు జోగి శివప్రసాద్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణ అధ్యక్షులు జివి బిజెపి మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు ఉన్నమట్ల కపర్ది పాలకొల్లు పట్టణ బిజెపి అధ్యక్షులు జక్కంపూడి కుమార్,జనసేన పట్టణ అధ్యక్షులు సిడగం సూరి కొమ్ముల దినేష్ జక్కంపూడి కుమార్ మహమ్మద్ జానీ మండాది అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు సూపర్ సిక్స్ పథకాలతో పేద కుటుంబాల్లో ఆర్థిక ప్రగతి





**పెదవేగి, మేజర్ న్యూస్:** ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా దెందులూరు కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ మంగళవారంపెదవేగి మండలంలోని భోగాపురం, అమ్మపాలెం, పెదకడిమి,పినకడిమి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరంగా వివరించారు. వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి20 ఏళ్ల వెనక్కి వెళ్ళిందని ఎద్దేవా చేశారు. జీవాలు పెంచుకునే ప్రతి ఒక్కరికి టిడిపి అండగా ఉంటుందని, జీవాలు చనిపోతే ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి ప్రతి కుటుంబానికి సంక్షేమం అందిస్తామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తానన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతిగా నెలకు 3000 రూపాయలు అందిస్తామన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్నారు. 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతమనేనిని,ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థించారు.

# ల్యాండ్,సాండ్, వైన్‌మైన్‌అన్నింటా జగన్ మాఫియా

## కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్



**పెంటపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ల్యాండు అండ్ సాండ్ వైను అండ్ మైను అన్నింటా జగన్ మాఫియా నడుస్తోందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని పెంటపాడు మండలం జట్లపాలెం, ఉమామహేశ్వరం, వెస్ట్ విప్పర్రు గ్రామాల్లో మంగళవారం బొలిశెట్టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థల్ని నిర్వీర్యం చేయగా నియోజవర్గంలో కొట్టు మరింత అవినీతికి పాల్పడ్డాడని విమర్శించారు. వైసీపీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ పేరు చెబితే చిరు వ్యాపారుల దగ్గర నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారుల వరకు భయపడే స్థాయిలో దందా సాగిందన్నారు. అయినా అవినీతి పై మాట్లాడకుండా రౌడీలు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని, ధైర్యం ఉంటే తన సవాళ్లు స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, మండల అధ్యక్షులు పుల్ల బాబి కిలపర్తి వెంకటరావు మాకా శ్రీనివాసు, దత్తు ప్రసాద్ తెలుగుదేశం బిజెపి నాయకులు తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా 601మంది ఓట్లు



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో రెండవ రోజు601 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు నరసాపురం రిటర్నింగ్ అధికారి అచ్యుత అంబారీష్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 58 నరసాపురం నియోజకవర్గం సంబంధించి మంగళవారం స్థానిక వై ఎన్ ఎం కళాశాల బిఈడి తరగతి గదుల్లో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఎం అచ్యుత అంబారిష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ రోజు పోస్టల్ బ్యాలెట్ ను 601మంది వినియోగించు కున్నారని ఆయన అన్నారు. మొదటి రోజు 888 మంది వినియోగించుకోగా ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించు కొన్నవారు 1489 మంది అని తెలిపారు. ఇంకా పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించు కొనని వారు కొత్తగా ఫారం 12ను నమోదు చేసుకున్నవారు బుధవారం నుండి 11వ తేది వరకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి ఎం అచ్యుత అంబారిష్ తెలిపారు.

# పిడుగు పడి వ్యక్తి మృతి



**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం యడవల్లి గ్రామానికి చెందిన పరస రామారావు (41) అనే వ్యక్తి మంగళవారం పిడుగుపాటుతో మృతి చెందాడు. పశువులను మేపడం కోసం పొలంలో ఉండగా ఘటనచోటు చేసుకొంది. పిడుగు పాటుకు పశువులు కూడా మృతి చెందాయి.